పెద్ద కాలవలో పడవనుక్కొని లాగా వస్తోంది.

దానికి దగ్గరగా—కొండ్ర సగబడి రాళ్లో తలికి, నాగలిదుంప గతుక్కున యేడి కోలకంటా విగడిపోయింది. ఛన్—మెదక నేల!! మేడి అందకుండా భూమిదగ్గర కల్లి పోయి నట్టయింది. గిత్తలు అగ్రగలాంచి, అంత పెద్దూ లాగిపారెయ్యాలనే పట్టు బట్టినయ్. తనే, అంతవస్తైందుకని "హాం హాం...హాం హాం" మని అపాడు. ముల్లుగర్ర మొదల్లో, దుంపమీదటిన మొండు చెక్కని పక్కకి పెట్టి, మేడిని బలంగా పట్టి, నాగలంతా ఎత్తి పక్కని బెట్టాడు. ఈ నేల కొంత్త బలువూ, సులువూ కూడా వోపలేదని, మేడి అలాగ్గా పట్టి–గిత్తల్నిదిలిచ్చాడు. మళ్లీ కొండ్ర కలిపాడు.

పొద్దింకా బారెడుందనగా చిట్టొచ్చింది. చేబుట్టనిండా బంతిపూలు కోసుకుని, "సంపెంగపూలు కోసియ్యవంటే నాన్నా?" అని అడిగింది. "ఎల్లేటప్పుడు కోసిత్తాగానీ, దొరువుదగ్గర కూచో చిట్టీ" అని తను చెప్పాడు. కాని, అది ఎల్లకుండా నాగలెంబడే నడుస్తా— "మల్లయ్యగారి తోట్లోకి మల్లే, మన తోట్లో మామిడిచెట్టు లేవేం నాన్నా" అని అడిగింది తను— "ముసలయ్యయిపోతే అప్పుడప్పుడూ కొట్టేశాం మనతోట్లో చెట్లు...మళ్లీ కాలం బాగుంటే వచ్చే యేడు అంటు పెట్టియ్యాలి!" అని చెప్పాడు.

చిట్టి నోరెప్పుడూ ఏదో ఒకటి అడుగుతా వుండాలిసిందే. అదేమిటీ, యిదేమిటీ అని దుంపతెంపుతుంది. "ఇప్పుడింటుట్లో ఏం జల్లుతారే?" అని అడిగింది. "గొడ్డకీయేడు జనుమన్నా జల్లలేదు. ఉలవ కొడన్నా వుంటేగాని గొడ్డు చితక్కుండా వుండవు...కనుంపండగల్లాక ఉలవలే జల్లాలి" అని తను చెప్పాడు...కొండ్ర కలిశాక ఎద్దువిప్పి, రాములమ్మత్తిన్ని దొరువులో నీళ్లెట్టుకు రమ్మని చిట్టికి పురమాయించి, తను నాగలికి కోటేసేశాడు. గిత్తలు నీరు దాగొచ్చి, కాడికింద కొశినయ్. వాటికి కాడితాస్కట్టి, పడమటి కొరడిమీద గరికుంటే అటునోలి—తను సంపెంగ చెట్టు కాడి కెళ్లాడు.

దాన్ని తన పెళ్ళప్పు డెప్పుడో అంటు తెచ్చి నాటాడు తన బాబు... ఈ చుట్టు పక్కలూళ్లలో యింకెక్కడా సంపెంగ చెట్టు లేదు. ఇదైనా రోజుకు రొండో మూడో పూలు యిచ్చుతుంది. అయితే మాత్రమేం, పైరగాలి కొటివాసన పూళ్ళోక్కూడా పోతుంది. అంత సువాసనగల పూలు గనకనే ఆ చెట్టుకాడ నాగుబాముల పుట్టవుంది. అందుకనే యెవరూ ఆ చెట్టు పాయలకి యెల్లరు. తనకు మాత్రం నదురూ బెదురూ లేదు. నాలుగయిదు దపాలు ఆ నల్లతామా, తెల్లతామా కనపడినయ్ గాని—అటిని మూడగానే తను తలగుడ్డతీసి, రొండు చేతుల్తో యెత్తి "నాగుమయ్యలూ, మీ బిడ్డలం—రచ్చించాలి...చయిత్ర, సయితిక్కి మీ పుట్టలో పాలోత్తాం" అని దణ్ణం పెట్టేవాడు, అయి—గరొచ్చన బసే మూరయ్య తండికి—పడగలిప్పి దణ్ణాలు పెట్టి, సల్లగా కలుగుల్లోకి యెల్లిపోయేయి. అందుకనే తన కంత బక్తి—అయింతే.

ఆకుల్లో రంగు కలిశిపోయుంటే సంపెంగ పూలు కనుక్కోటం మా చెడ్డకష్టం. అయినా తన కలవాటే గనక యెరూ నాలుగు పూలు కోశాడు...ఇంకొ రేపటికిచ్చే పూలు నాలుక్కనిపించినయ్. రెండు పండక్కి కూతుళ్ళిద్దరూ పెట్టుకుంటార్లే రేపు కోసుకెళ్ళాం అని అటే నోదిలేశాడు...అటేనింకెవరు కోస్తారు?!

తనింట్లో వాళ్ళింకా ఏమకాల్లో పెద్ద పండగ జేసుకుంటారూ? కొత్త గుడ్డ మైనాక—పూలూ, పండగలూ ఎవరి క్కావాలి—ఏడుపులూ, మొత్తుకోళ్లూ తప్తే!? అప్పుడుదాకా అంతా ఎంతో కులాసాగా వుండగా—అంతట్లోనే యింత అభాసు జరగటం తలుసుకుంటే గుండె చెరువై పోతోంది...బొద్దుకాణంచి ఏడుపు తోంది దిగులు... వొళ్ళంతా వణికి పోతాంటే తనని తానే మాసుకున్నాడు.

తనకి సొక్కాయేసుకునే అలవాటే లేదు. వల్లెవాటు పంచి సగం సగం తడిశి పోయింది—తన కళ్ళమ్మట కారే నీళ్ళు గావల్ను. అసలే సంకురాత్రి చలి; నెత్తి మీద రాయాకుల్నించి మంచుబిందువులు పడుతుండాయ్. పక్కంటే పాగిపోతాంది పొలిమేర కాలవమీంచి చలిగాలొత్తాంది. పెవాహోనికి అందుల్లగిలి గావల్ను. కళ్ళు గలగల్లాడ తన్నయ్. అద్దరినుండి తుమ్మల బీట్లో గుడ్డగూబ లరుత్తోంనయ్. ఇటు పొలాలమీద నక్కలరొడ. చుట్టూ బయ్యంకరంగా వుంది...ఇలకోళ్లూ, కీసురాళ్లూ తెరిపిలేకండా కూస్తోంనయ్. పాముదుల్లో గావల్ను—అప్పుడే కొంతమంది బజనముటా మేలుకొలుపాటలు పాడుకెట్టారు.

తనెంత వొంటిగావుండా సగం రేయి



